నవభూమి
హైదరాబాద్
4 జూన్,2025 బుధవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

## ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో

# ఫుడ్ పాయిజన్

- ఒకరు మృతి.. 70మందికి అస్వస్థత.. ఇద్దరి పరిస్థితి విషమం
- 8 రోగులకు ఉస్మానియా వైద్యులు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలోనే చికిత్స
- మరోవైపు ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందన్న కోణంలో అధికారులు దర్యాప్తు
- రోగుల మల నమూనాలను ఓహెచ్ మైక్రో బయాలజీ విభాగానికి, నీటి నమూనాలను నారాయణ గూడలోని ఐపీఎంకు పంపిన అధికారులు



**ఎర్రగడ్డ-నవభూమి:** ఎర్రగడ్డ లోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా ఒక రోగి మృతిచెందగా, 70మంది రోగులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. మానసిక వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు సోమవారం మామూలు ఆహారం అన్నం, అరటి పండ్లు, గుడ్లతో పాటు పరమాన్నాన్ని కూడా వడ్డించారు. సాయంత్రానికి డీసీ, కోర్టు వార్డుల్లోని కొంత మందికి స్వల్ప వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. వైద్యులు చికిత్సనందించినా కూడా డీసీ వార్డులో చికిత్స పొందుతున్న వ్యక్తి(30) తీవ్ర అస్వస్థతకు గురై మంగళవారం ఉదయం చనిపోయాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

అస్వస్థతకు గురైన 70 మంది రోగులల్లో ఇద్దరు తీవ్రమైన అస్వస్థతకు గురికావడంతో వెంటనే వారిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మిగతా 68 రోగులకు ఉస్మానియా వైద్యులు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలోనే చికిత్సనందిస్తుండటం గమనార్హం. మరోవైపు ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

రోగుల మల నమూనాలను ఉస్మానియా దవాఖాన మైక్రో బయాలజీ విభాగానికి, నీటి నమూనాలను నారాయణ గూడ లోని ఐపీఎంనకు పంపించారు. హైదరాబాద్ కలెక్టర్ అనురాగ్ దుర్సెట్టి ఆసుపత్రికి చేరుకొని రోగుల పరిస్థితిపై ఆరా తీశారు. జరిగిన సంఘటన గురించి డాక్టర్ అనిత వివరణ కోరగా.. 70 మంది అస్వస్థతకు గురైన మాట వాస్తవమని. ఐపీఎం, ఉస్మానియా ల నుంచి రిపోర్టులు వచ్చిన తర్వాత అసలు విషయం తెలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో మానసిక రోగులకు అందించే ఆహార నాణ్యత పట్టించుకునే నాథుడే లేడు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న రెగ్యులర్ డైటీషియన్ ఫోస్ట ను భర్తీ చేయకుండా వదిలేశారు. ఆసుపత్రిలోని సిబ్బందే డైటీషియన్ బాధ్యత తీసుకోవడంతో పర్యవేక్షణ అంతంత మాత్రంగానే సాగుతుంది. ఎన్నడూ లేనంతగా 70 మంది అస్వస్థతకు గురికావడంతో అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రీలాంచ్ పేరిట

# 300 కోట్ల మోసం

- తక్కువ ధరకు ప్లాట్లు ఇప్పిస్తామని ఓ రియల్ ఎస్టేట్ టోకరా
- న్యాయం చేయాలని మొర పెట్టుకున్న బాధితులు
- పోలీసులకు,ఈడీకి ఫిర్యాదు చేసిన బాధితులు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో :** హైదరాబాద్ శివారులోని గోపన్‌పల్లిలో తక్కువ ధరకు ప్లాట్లు ఇప్పిస్తానని ప్రీలాంచ్ పేరిట జయత్రి రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మోసం చేసిందని బాధితులు ఆరోపిస్తున్నారు. వందలాది మంది మధ్యతరగతి ప్రజల నుంచి దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి ముఖం చాటేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జయత్రి కంపెనీ తమను ఆకర్షణీయమైన బ్రోచర్లు, ప్రీ లాంచ్ ఆఫర్లతో డిస్కౌంట్ ధరలకు ప్రైమ్ ప్లాట్లను ఇస్తామని నమ్మబలికిందని బాధితులు ఆరోపిస్తున్నారు. వీరికి కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ వద్ద100 మందికి పైగా ఉద్యోగులతో కూడిన విలాసవంతమైన కార్పొరేట్ కార్యాలయం చూపించడంతో పెద్ద సంస్థ అని నమ్మామని అంటున్నారు. రెండేళ్లలోపు ప్లాట్లను అప్పగిస్తామంటే రూ. 20 లక్షల నుంచి రూ.1.8 కోట్ల వరకు వివిధ దశల్లో చెల్లించామని చెబుతున్నారు.

గడువు ముగిసినా వివిధ రకాల సాకులు చూపిస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రధాన నిందితుడు కాకర్ల శ్రీనివాస్, మరో 19 మంది డైరెక్టర్లతో కలిసి ఫిబ్రవరి 2021లో జయత్రి గ్రూప్‌ను స్థాపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే హిల్టన్ జయ డైమండ్ పేరుతో ఇప్పటికే భారీ వెంచర్‌ను ప్రారంభించి మోసానికి పాల్పడి సంస్థకు చెందిన శ్రీనివాస్‌తో పాటు మరికొందరు అరెస్టయి ప్రస్తుతం బెయిల్‌పై బయటకు వచ్చినట్లు వారు చెబుతున్నారు. ఇదే సంస్థ గతంలో రాజమండ్రిలో ఇలాంటి మోసానికే పాల్పడిందని బాధితులు తెలిపారు.

**పోలీసులు, ఈడీకి ఫిర్యాదు..**

జయతి గ్రూప్ మోసంపై ఇప్పటికే పోలీసులు, ఈడీ, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వర్మ కుమార్, మూర్తి, ప్రసాద్, గణేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జోక్యం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి, వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని, న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. తాము మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చామని, తామ పెట్టిన ప్రతి రూపాయి కష్టపడి సంపాదించినదేనని అన్నారు.

## 2 విడతల్లో

# చేనేత అభయహస్తం

- 40 వేల మంది కార్మికులకు ప్రయోజనం
- తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లోగో: మంత్రి తుమ్మల



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ చేనేత అభయ హస్తం' పథకం రెండు (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నుంచి మార్చి వరకు) విడతల్లో అమలు చేస్తామని చేనేత కార్మికశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఈ మేరకు 'తెలంగాణ చేనేత అభయహస్తం' పథకం మార్గదర్శకాలను జారీ చేశామన్నారు. వేతన ప్రోత్సాహం కింద ఏటా రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6,000 చెలిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. ఒక్కో విడతలో చేనేత కార్మికుడికి రూ.9,000, అనుబంధ కార్మికుడికి రూ.3,000 సంబంధిత లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ పథకంతో సుమారు 40 వేల మంది చేనేత, అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని తుమ్మల వెల్లడించారు. ఇక రాష్ట్ర చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా 'యూనిక్ లోగో' జత చేస్తామని, తద్వారా ఆ వస్త్రాల నాణ్యతా ప్రమాణాలు, నేత కార్మికుడి వివరాలు తెలుసుకోవ చ్చునని తెలిపారు.

18 ఏళ్లు నిండడంతోపాటు జియో ట్యాగ్ చేసిన మరమగ్గాలపై పని చేసే కార్మికులతోపాటు ప్రీలూమ్, ప్రిపరేటరీ (డ్రైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైడింగ్, సైజింగ్) అనుబంధ పనులు చేసే వారితోపాటు చేనేత వృత్తితో వార్షికాదాయం 50 శాతం పొందుతున్న వారిని ఈ పథకానికి అర్హులుగా గుర్తించామన్నారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రం కోసం

# కృషి చేయాలి

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ పిలుపు
- (పీసీబీ) రూపొందించిన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' థీమ్ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో :** తెలంగాణను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని, పర్యావరణానికి నష్టం కలిగించొద్దని కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) రూపొందించిన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' థీమ్ పోస్టర్‌ను మంత్రి సురేఖ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడమే లక్ష్యంగా పోస్టర్లు రూపొందించారని తెలిపారు.

## గాజుల రామారం సర్వేనెం. 307లో రు.100 కోట్ల ప్రభుత్వ భూమి మాయం

4

## ప్రయాణికులకు నూతన బస్ స్టాప్ ఏర్పాటు



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఢిల్లీ వాళ్ళ స్వీట్ హౌస్ ముందు ఉన్న బస్టాప్ ను ట్రాఫిక్ పోలీసులు సిఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో బస్సు డిపో మేనేజర్ కృష్ణారెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ నుంచి షాద్నగర్ బస్ స్టాప్ ను అమ్మవారి గుడి సమీపంలో సడలించారు.గతంలో బస్ స్టాప్ ఎన్నో సమస్యలకు గురై ప్రయాణికులకు మరియు రైతులకు ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ప్రమోద్ కుమార్ తెలిపారు గ్రామంలో నుంచి వచ్చే ప్రయాణికులకు బస్టాప్ ను కొద్దిగా ముందుకు సడలించామని సూచించారు కనుక విద్యార్థులు కానీ రైతులు కానీ ముందుకు మార్చబడిన బస్ స్టాప్ లోనే బస్సులు ఎక్కి సురక్షితంగా తమ గ్రామాలలో తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ తో పాటు ట్రాఫిక్ ఎస్ఐ సునీల్ పోలీస్ ఇబ్బందులు ఆర్టీసీ మేనేజర్ రాజేంద్రనగర్ డిపో కృష్ణారెడ్డి విద్యాసాగర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో భూ సమస్య పరిష్కారం నేటి నుంచి భూ భారతి సదస్సులు



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్తు ఆర్ ఐ కృష్ణ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దత్తు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వంద రోజుల ప్రణాళిక భాగంగా ముచింతల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు గ్రామంలో ఉండే భూ సమస్యలు వారసత్వం మరియు వివిధ కోణాలలో సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మార్వో దత్తు అన్నారు కనుక గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సమస్యలు ఉంటే ఉపయోగించుకోవాలని అన్నారు

## విషాదం..రైలు ఢీకొని అన్నదమ్ములు మృతి

**హైదరాబాద్-నవభూమి:** యాకుత్పురా రైల్వేస్టేషన్లో సోమవారం విషాదం చోటుచేసుకుంది. గొర్రెల మేత కోసం చెట్టు ఎక్కిన ఇద్దరు అన్నదమ్ములు ప్రమాదశాత్తు రైలు పట్టాలపై పడ్డారు. అదే సమయంలో రైలు వచ్చి ఢీ కొట్టడంతో అన్నదమ్ములిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెట్టు కొమ్మ విరిగి పట్టాలపై పడటంతోనే ఇద్దరు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అన్నదమ్ములు మరణించడంతో కుటుంబ సభ్యుల బోరున విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



### రోడ్డుపై పడ్డ గుంతలను దగ్గరుండి

# పూడ్చి వేయించిన ట్రాఫిక్ సిఐ

◆ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ తీరుపై ప్రయాణికుల ప్రశంసలు

**మేడ్చల్ - జూన్ 3:( నవభూమి ప్రతినిధి)**ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడమే కాదు ప్రజాసేవ సైతం చేయగలమని నిరూపించారు మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్. ట్రాఫిక్ రూల్స్ ను పాటించని ప్రయాణికులపై కొరడా విధించడమే కాదు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కూడా మా బాధ్యత అని మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ నిరూపించారు. రోడ్డుపై పడ్డ గుంతలను ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ స్వయంగా దగ్గరుండి మట్టితో పూడ్చి వేయించిన ఘటన మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కిష్టాపూర్ గ్రామంలో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి ప్రయాణికులకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది కలుగుతూ ఉండడం మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ దృష్టికి రాగా ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ స్వయంగా దగ్గరుండి మరమ్మతులు చేయించారు. దీనిని చూసినా ప్రయాణికులు ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ పై ప్రశంస జల్లులు కురిపించారు. మున్సిపల్ అధికారులు చేయాల్సిన పనిని ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ చేయడాన్ని ప్రయాణికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించని ప్రయాణికులపై జరిమానాలు విధించడమే కాదు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కూడా మా బాధ్యత అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రోడ్డుపై పడ్డ గుంతలను మట్టితో పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. రాబోయేది వర్షాకాలం కావడం వల్ల గుంతలను ఇలానే వదిలేస్తే గుంతలు మరింత పెరిగి ప్రయాణికులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున , స్వయంగా తానే దగ్గరుండి గుంతలను మట్టితో పూడ్చి వేయించారని ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ తెలిపారు.



## తక్షణ విడుదలకు నైపుణ్యాధారిత, ప్రాయోగిక విద్యే భవిష్యత్తు తరాల శక్తి

**హైదరాబాద్, జూన్ 3, 2025** దేశ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఉన్న పట్టభద్రుల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రముఖ విద్యావేత్తలు స్పందించారు. ఇటీవల జరిగిన ముఖ్యమైన చర్చలో వోక్సెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అమిత్ గారు మరియు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ (దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్) ఛైర్మన్, పర్యావరణవేత్త డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యా వ్యవస్థలో ప్రాథమిక స్థాయిలో నుంచే నైపుణ్యాల అభివృద్ధి అవసరమని స్పష్టంగా తెలిపారు.ప్రస్తుతం ఉన్న విద్యా విధానం చాలా వరకు సిద్ధాంతపరంగా ఉండటం వల్ల, విద్యార్థులు జీవితానికి అవసరమైన ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడంలో వెనుకబడుతున్నారు. "పుస్తకాలకే పరిమితమైన విద్య కాకుండా, విద్యార్థులలో స్వావలంబన, జీవన నైపుణ్యాలు, పర్యావరణపట్ల బాధ్యత వంటి అంశాలను విద్యాస్థాయిలోనే నేర్పించాలి," అని వారు అభిప్రాయపడ్డారు.చర్చలో కీలకాంశాలు: ప్రస్తుత పరిస్థితి:ప్రభుత్వం పలు విద్యా సంస్కరణలు చేపట్టినప్పటికీ, ప్రాథమిక స్థాయిలో నైపుణ్యాభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పై స్థాయికి వచ్చిన విద్యార్థులకే నిజమైన జీవిత నైపుణ్యాలు లోపిస్తున్నాయి.నవతర విద్యావ్యవస్థ అవసరం:ప్రొఫెసర్ అమిత్ గారు వ్యాఖ్యానిస్తూ,"పట్టాలు పొందిన వారు సాంకేతికంగా అర్హులే కానీ జీవితానికి సిద్ధంగా లేరు. ఈ లోటు స్కూల్ స్థాయిలోనే పూరించాలి. విద్యార్థుల నైపుణ్యాలపై చిన్నప్పటి నుంచే దృష్టి పెట్టాలి."లోటస్ ల్యాప్ పాఠశాలలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు:డా. గోపాల్ రెడ్డి వివరించారు,"మా పాఠశాలల్లో విద్యార్థులు ఆహారం వండటం, మొక్కలు నాటటం, నీటిని శుద్ధి చేయడం, వృద్ధులను చూసుకోవడం, పర్యావరణాన్ని రక్షించడం వంటి అనేక ప్రాథమిక జీవన నైపుణ్యాలు నేర్చుకుంటున్నారు. ఇవి భవిష్యత్తులో వారిని నైతికంగా, బలమైన వ్యక్తిత్వంతో ఎదగడానికి తోడ్పడతాయి.



**"లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు:పర్యావరణ చైతన్యం:**ప్లాంటేషన్ డ్రైవ్స్, వర్షనీటి సంరక్షణ, కాంపోస్టింగ్, 'భూమిని కాపాడుకుందాం' వంటి కార్యక్రమాల్లో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం.జీవన నైపుణ్య శిక్షణ: ఆహార తయారీ, హైజీన్, ఇంటి నిర్వహణ వంటి అంశాల్లో విద్యార్థులకు శిక్షణ.వృత్తి పరిచయం: కార్పెంట్రీ, ఎలక్ట్రానిక్స్, తోటపనులు, చిన్న యాంత్రిక పనులపై విద్యార్థులకు అనుభవజ్ఞుల సహకారంతో వర్క్షాప్‌లు.వాస్తవ అనుభవాలు: 'My City, My Duty Market Day Emergency Drills లాంటి కార్యక్రమాల ద్వారా సామాజిక బాధ్యత పెంపుదల.సామాజిక సేవా కార్యక్రమాలు:బస్తీల శుభ్రత, పర్యావరణ ప్రచారాలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాలలో విద్యార్థుల చొరవ.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని:ఈ చర్చ చివర్లో, భారత ప్రభుత్వానికి, విద్యా మండళ్లకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు ఒక స్పష్టమైన పిలుపునిచ్చారు -విద్యను జీవన నైపుణ్యాలతో ముడిపెట్టాలి."ఆత్మవిశ్వాసం ఉన్న పిల్లవాడు భవిష్యత్తులో మార్గదర్శకుడవుతాడు. బాధ్యత గల విద్యార్థి దేశానికి విలువైన పౌరుడవుతాడు. చర్య తీసుకునే సమయం ఇదే," అని డా. గోపాల్ రెడ్డి అన్నారు.

## ఘనంగా తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఉప్పల్-నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్లో వెంకటరామిరెడ్డి నగర్ బస్టాండ్ ఆవరణలో కాలేరు జే నవీన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి,ఎర్రోళ్ల శ్రీనివాస్,దూదిల్ల బాలరాజ్ యాదవ్ హాజరై కేక్ కటింగ్ చేసి అనంతరం తన్నీరు హరీష్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.హరీష్ రావు జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు ఈ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు,చారి, సోమిరెడ్డి,సుధాకర్ చారి, హరీష్ హబ్సిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాణిగంజ్ డిపోలో 206వ వారం జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూన్ 3:** ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది 206 వా రం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి కృష్ణ ఎం శ్రీనివాస్ సి వీరేష్ కుమార్ వి వెంకటేష్ రాజేష్ నాయుడు %u%విజయ్ కుమార్ శ్రామిక్ మరియు జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చునని నిర్వాహకులు సుద్దాల సురేష్ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తా

**కుత్బుల్లాపూర్ – జూన్3: (నవభూమి ప్రతినిధి)** మిలో సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే తారక మంత్రంగా అందరికీ అందుబాటులో ఉండే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రతీ రోజు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సమస్యల పరిష్కార దిశగా అధికారులను ఆదేశించడంతో పాటు ఆత్మీయ నేతకు మా ఇంటి ఆహ్వానం అంటూ ప్రజలు అందజేసే ఆహ్వానాలను అందుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు పలు వినతులు, ఆహ్వానపత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.





# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది

- ◆ కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు
- ◆ మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుంది
- ◆ కరాటే శిక్షణ ఇచ్చిన హొంగార్డ్ శ్రీనివాసులును ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ
- ◆ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి, మే 03(నవభూమి ప్రతినిధి):** కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శ్రీతంగాపురం పోలీస్టేషన్ లో హొంగార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ, విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కరాటే విద్యార్థులకు బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు, జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుందని, ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం, నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేశారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు, మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హొంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై రవి సాగర్, శిక్షణ ఎస్సైలు వేణుగోపాల్, దివ్యా, హొంగార్డ్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదులాబాద్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సు

**ఘట్కేసర్ – జూన్ 3: (నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ పరిధిలోని ఎదులాబాద్‌లో జేసి విజయందర్ రెడ్డిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం రెవిన్యూ సదస్సులో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి తో, ఏసిపి చంక్రపాణి మాజీ జెడ్ పి చైర్మన్ మలిపేద్ది శరత్ చంద్ర రెడ్డి తో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూవ్యవస్థనుపునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి సదస్సులు – ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం భూ సమస్యలకే రెవెన్యూ సదస్సులు లక్షలాది సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయి.

**ప్రజల వద్దకే రెవెన్యూ :** సచివాలయంలో రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. పదేళ్ల బీఆర్ఎస్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూ సమస్యల్లో చిక్కుకున్నారని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో నాడు చోటుచేసుకున్న తప్పులను సరిచేసి, భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే తీసుకెళ్తున్నామని వెల్లడించారు. నేటి నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 6 వేల మంది సర్వేయర్ల నియామకం : ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులుస్వీకరించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పైలట్ మండలాల్లో ఏకంగా 55 వేల అర్జీలు రావడం క్షేత్రస్థాయిలో భూ సమస్యల తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. వచ్చే రెండు నెలల్లో మొదటి దశలో 6 వేల మంది సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. సాదాబైనామాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న9లక్షలధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హమైన వాటిని పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ భారతి చట్టంతో 18 రకాలైన భూమి మ్యుటేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, ఎదులాబాద్ ప్రజా ప్రతినిధులు, ఘట్కేసర్ ప్రజా ప్రతినిధులు పోలీస్ అధికారులు, వివిధ హొదలో ఉన్న నాయకులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# డిజైన్లతో వస్త్ర ప్రపంచానికి చిరునామాగా వస్త్ర విహార్ పేరు గడించాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – జూన 3:(నవభూమి ప్రతినిధి)**చింతల్ మెయిన్ రోడ్ గణేష్ నగర్ బస్టాప్ వద్ద కార్తీక్ రెడ్డి, మనోహర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్ర విహార్ క్లాత్ స్టోర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..మహిళా మణులను ఆకట్టుకునేలా నూతన వస్త్ర డిజైన్లతో వస్త్ర ప్రపంచానికి చిరునామాగా "వస్త్ర విహార్" పేరు గడించాలి.డఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు బండారు వర ప్రసాద్, శ్రీశైలం యాదవ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజీ, దేగ రాము, సామ్రాట్, శ్రీను, పంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సర్కిల్‌లో ముందస్తు మాన్సూన్ పనులు ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ జి రాజు

### ప్రతి డివిజన్‌లో మూడు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ , నాలాల పూడిక పనులు

**మల్కాజిగిరి–నవభూమిప్రతినిధి:**వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ లో మూడు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ పనులను చేపడుతున్నట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజు తెలిపారు. మంగళవారం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ స్పెషల్ డ్రైవ్ పనులను ఈనెల ఆరో తేదీ వరకు అన్ని డివిజన్లలో మాన్సూన్ పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇందులో నాలాల పూడిక తీసే పనులతో పాటు చెత్తాచెదారం తొలగింపు రోడ్ల మీదికి ఇసుక మట్టి చేరకుండా చూడటం వంటి పనులను నిర్వహిస్తున్నారు. 50 మంది పారిశుద్ధ్య కార్మికులను మాన్సూన్ పనులు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ రాజు తెలిపారు. ఎవరైనా రోడ్లమీద వారి వారి ఇళ్లకు సంబంధించిన నిర్మాణానికి సంబంధించిన వ్యర్థాలను రోడ్ల పైన వేస్తే 25 వేల రూపాయలు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జీ. రాజు , శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, నరేందర్ బాలమణి , రాజేశ్వరి , ఎస్ఎఫ్ఏ, జాన్సుందర్ ,యాదగిరి శాలరీ జవాన్ తదితరులు పాల్గొని నేరేడ్మెట్ డంపింగ్ యార్డ్ మరియు తహ తహసిల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాలను పారిశుద్ధ్య పనులను నిర్వహించారు



# డ్రగ్స్ అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

- డ్రగ్స్ గ్యాంగ్ లీడర్ తిరుపతి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్ పరారీ
- రూ. 2కోట్ల విలువ చేసే 840 రెండు గ్రాముల కోకైన్ ఎఫిడిన్,సెల్‌ఫోన్ స్వాధీనం

**కుత్బుల్లాపూర్ – జూన్ 3:(నవభూమి ప్రతినిధి)** ఏపీలోనని బాపట్ల జిల్లా అద్దంకి నుంచి హైదరాబాద్‌కు రెండు కోట్ల విలువైన డ్రగ్స్ తరలించి, విక్రయిస్తుండగా విశ్వాసనీయ సమాచారం తో బాలానగర్ ఎస్ఓటి పోలీసులకు నిందితులు చిక్కారు. ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు వారి వద్ద నుంచి 2 కోట్ల రూపాయల విలువైన 840 గ్రాముల కొకైన్, ఎఫిడ్రిన్, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ దందాను నడిపిస్తున్నది కానిస్టేబుల్ అని తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. ప్రస్తుతం కానిస్టేబుల్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. డ్రగ్స్ దందా నడిపిస్తున్న గుణశేఖర్ కానిస్టేబుల్ తిరుపతికి చెందిన ఏపీలో కానిస్టేబుల్ గా చేస్తున్నాడు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలానికి చెందిన కాంట్రాక్టర్ దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి, తిరుపతి రూరల్ ప్రాంతానికి చెందిన పున్నం సురేంద్ర, అద్దంకి చెందిన ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకురాలు చేగుడు మెర్సీ మార్గరెట్ మహిళ, దేవరాజు ఏసుబాబు, షేక్ మస్తాన్ వలీలతో కానిస్టేబుల్ గుణశేఖర్ కలిసి ఓ గ్యాంగ్ గా ఏర్పడ్డారు. ఎప్పట్లాగే కొందరు వ్యక్తుల ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేశాడు. ఆ డ్రగ్స్‌ను ఏపీ నుంచి హైదరాబాదుకు తరలించి విక్రయించాలనుకున్నారు. 840 గ్రాముల కొకైన్, ఎఫెక్ట్ డ్రీమ్ బాపట్ల జిల్లా అద్దంకి నుంచి కూకట్‌పల్లికి తరలించారు. అల్విన్ కాలనీలోని ఓ హొటల్ దగ్గర డ్రగ్స్ విక్రయించడానికి నిందితులు ప్లాన్ చేశారు. సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద రూ.2 కోట్ల విలువ చేసే కొకైన్, ఎఫిడ్రిన్ ఉన్నట్లు గుర్తించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ డ్రగ్స్ గ్యాంగ్ లీడర్ అయిన కానిస్టేబుల్ గుణశేఖర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. త్వరలోనే అతన్ని అరెస్ట్ చేస్తామని చెప్పారు.






### గాజుల రామారం సర్వేనెం. 307లో

# రు.100 కోట్ల ప్రభుత్వ భూమి మాయం

- అధికార పార్టీ నాయకుల అండదండలతో గాజులరామారం భూ కబ్జాలు.- నిద్రమత్తులో ప్రభుత్వం
- ఇదిగో బంపర్ డ్రీమ్ విల్లాలు-అధిగో ప్రభుత్వభూముల కబ్జాలు
- రెచ్చి పోతున్న భూబకాసురులు



**కుత్బుల్లాపూర్ – జూన్ 3:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజుల రామాపురం పరిధిలోని వేలకోట్లప్రభుత్వభూములు కబ్జావుతున్నా రెవెన్యూ అధికారులు నిద్రమత్తు లో మునిగి తేలుతున్నారు ఉన్న విల్లాలు వేరే వాళ్లవి.అవి చూపించి ఇదిగో అన్నా, ఇదే రేంజ్ లో నీ ఇల్లు కూడా అవుతుంది!" అని దిక్కులు మరిగేలా ప్రచారం చేస్తున్నారు! అసలు మ్యాటర్ ఏంటంటే –వీళ్ళు ప్రభుత్వ భూములు కబ్జా చేసి, 60 గజాల్లో చిన్న రూమ్ వేసిన,"ఇపుడు ఇది తీసుకోండి... 15 లక్షలు ఇవ్వండి... రేపటి ప్రభుత్వంలో మేమే పట్టా ఇప్పిస్తా అప్పుడు మీరు కూడా విల్లా కట్టుకోండి అని కలల లోకంలో తిప్పేస్తున్నారు.భూబకాసురులైనారాజు రాజేంద్ర అనే ఈ కబ్జాదారులు,కూకట్‌పల్లి – కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లోపెద్ద కాంగ్రెస్ నాయకుల దీవెనతోఈ డ్రీమ్ విల్లా మాయాజాలాన్ని నడుపుతున్నారు! మీకో చిన్న గది చూపించి,"రేపు మీకు విల్లా వస్తుంది, పట్టా వస్తుంది! అనివారే కబ్జా చేసిన భూమిని మళ్లీ మీకు అమ్ముతున్నారు అదీ ప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తామని చెబుతూ!ఎద్దు మోసుకుంటే భూమి కూడా తీసుకెళ్తారా? పబ్లిక్ కి హెచ్చరిక ఇది ఒక్కడో ఇద్దరో చేసే మోసం కాదు.ఇది కబ్జా ప్యాకేజీ రాజకీయ రూట్ లో జరుగుతున్న డ్రామా! "పొలాన్ని పంచనెంగా అమ్మేస్తున్న కాలం ఇది %–% పద్ధతిగా జాగ్రత్త పడండి!"ఈ మోసాన్ని పంచండి. ప్రజలకు తెలియజేయండి. ప్రభుత్వ భూములు పబ్లిక్ ప్రాపర్టీ %–% ఒక్కరికి కాదు, అందుకున్నా రు.జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలి నీ బిజెపి జీల్లా నాయకులు జైశంఖర్ గౌడ్ కోరారు



## మర్యాదపూర్వకంగా కలిసిన అంజయ్య నగర్ సీ బ్లాక్ నూతన కార్యవర్గం సభ్యులు



**కుత్బుల్లాపూర్ జూన్3: (నవభూమి ప్రతినిధి)**–జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్నిమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.అంజయ్య నగర్ సి బ్లాక్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా నా శుభాకాంక్షలు. కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో సంక్షేమ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. మీరు గెలిపించిన మీ నాయకుడిగా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.బాబు, నాగరాజు, వెంకటయ్య, లాలయ్య, రాజ శేఖర్, రమేష్, సోమేష్, అంజయ్య నగర్ సీ బ్లాక్ నూతన అధ్యక్షులు ఏ.గురవయ్య, ఉపాధ్యక్షులు ఎం.పాండు, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - జూన్ 3బీ(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బీజేపీ అధ్యక్షులు మల్లారెడ్డి వినతి

**కుత్బుల్లాపూర్ - జూన్ 3:**(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల గురించి కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి జిల్లా బిజెపి కన్వీనర్ మల్లారెడ్డితో కలిసి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు



# దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

- **అవినీతికి శిక్ష తప్పదు, డ్రామాలు ఆపాలి**
- **టీపీసీసీ ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్‌పల్లి, జూన్ 3, (నవభూమి ప్రతినిధి) :** 100 కోట్ల లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతున్న తీరును టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా విమర్శించారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు సాక్షాత్తూ నెరవేరుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... నీ బాపుకు నోటీసులు వస్తే నువ్వేందుకు ఉలిక్కిపడుతావు? విచారణకు రావమ్మంటే ఎందుకంత గుబులు? వెళితే ఎక్కడ దొరికిపోతామోనన్న భయం పట్టుకుందా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాలపాటు డ్రామాలు, రాచరిక పాలనను భరించి ఓటుతో గుణపాఠం చెప్పారని, అయినా ఇప్పటికీ డ్రామాలు ఆపడం లేదని విమర్శించారు. ధర్నా చౌక్ ఎత్తేసినప్పుడు మీ నాయన ధర్నా చేసేందుకు చోటు ఇవ్వలేదని, ఇప్పుడు నోటీసులపై ధర్నా చేస్తానంటున్నారు అని హేళన చేశారు. కొత్తగా అమరవీరులు గుర్తొస్తున్నారంటారు... నిజంగా అన్యాయం జరిగితే ప్రతిరోజూ ధర్నా చేయాల్సిందే అన్నారు.మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ధరణి, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఇవన్నీ బీఆర్ఎస్ పాలనలో భారీ అవినీతికి వేదిక అయ్యాయన్నారు. లిక్కర్ స్కాంలో, ప్రాజెక్టుల కట్టడాల్లో, వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు.జాగృతిని బీసీల కోసం వాడుతున్నట్టు చెప్పినా, దాన్ని బీసీల చేతిలో పెట్టలేదని, కేవలం స్వార్ధ రాజకీయాల కోసమే బీసీ నినాదం ఎత్తుకున్నారని చెప్పారు. కవిత ఇప్పటివరకు బీసీ, ఎస్సీలకు గానీ, రైతులకు గానీ నయాపైసా సాయం చేయలేదన్నారు. కేటీఆర్, కవిత మధ్య విభేదాలు, కేసీఆర్ తల పట్టుకునే స్థితి, ఫాం హౌస్‌కు పరిమితమైన నాయకత్వం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇంటినే సక్రమంగా నడపలేని వారు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్, బ్లాక్ మెయిలింగ్ ఆరోపణలు...ఫోన్ ట్యాపింగ్ ద్వారా కుటుంబాల్లో చిచ్చు పెట్టడం, ప్రతిపక్ష నాయకులను వేధించడం, వారి వ్యూహాలను ముందుగానే తెలిసి రాజకీయంగా దాడి చేయడం వంటి చర్యలు దేశాన్ని కూడా ఉలిక్కిపడేలా చేశాయని చెప్పారు. కేసీఆర్, కవిత, హరీష్ రావు, ఈటల రాజేందర్ వంటి నేతలు కాళేశ్వరం స్కాంలలో భాగస్వాములైతే, వారికి ఇది నిజాయితీని నిరూపించుకునే అవకాశం అని డా. సత్యం అన్నారు. ప్రభాకర్ రావు వంటి వ్యక్తులను విదేశాల నుండి కూడా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెడతామని తెలిపారు.బతుకమ్మ పేరుతో కవిత తన రాజకీయ బతుకును కాపాడుకుందని, లిక్కర్ స్కాం కేసుల నుంచి బయటపడేందుకు బీజేపీకి దగ్గరవుతున్నదని తీవ్ర ఆరోపణ చేశారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తెలతాడులు తెగుతున్నాయని గుర్తు చేశారు.తెలంగాణ ఇవ్వకపోయుంటే ఈ కేసీఆర్ కుటుంబ బ్రతుకులే లేకపోయేవి అంటూ సోనియాకు కృతజ్ఞత వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇప్పటికైనా న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

# మాధవనగర్ కాలనీ కమ్యూనిటీహాల్ ఘనంగా ప్రారంభం

- **ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు**
- **మల్కాజిగిరి పార్ల మెంట్ సభ్యులు :ఈటల రాజేందర్**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మధుయాష్కీ**





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 3 జూన్** చంపాపేట్ డివిజన్ మధుర నగర్ కాలనీ లో కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, ఈటెల రాజేందర్ హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవం లో వంగ మధు సుదసన్ టెడ్డి కార్పొరేటర్ , కొప్పుల నర్సిహ్మా రెడ్డి కార్పొరేటర్,,దయానంద్ గుప్తా కార్పొరేటట్ ,ముద్ద గౌని రాంమ్మోహన్ గౌడ్,,గోపాల్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంపాపేట్ డివిజన్, మాధవ నగర్ కాలనీ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి తెలియజేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సద్వినియోగం చేసుకున్నట్లయితే ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది దానిలో భాగంగానే ఈ కాలనీలో ఈ భవనం ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలను నా వంతు కృషిగా ఏర్పాటుకు సహకరిస్తానని తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో అభివృద్ధి పనులను కింది స్థాయి వరకు చేరే విధంగా సహకరిస్తామని తెలియజేశారు మధు యాష్ కి గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ డివిజన్ కు అభివృద్ధి పనులకు సహకరిస్తారు అని నా వంతు కృషిగా తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు ఈ ప్రారంభోత్సవంలో నేమాల బెనర్జీ, మోహన్ రెడ్డి, అనసూయ గౌడ్, వెంకటమ్మ సాంబమూర్తి, కోదండం, మణిపాల్ రెడ్డి, మద్ది కరుణాకర్ రెడ్డి, దుర్గ నగర్ అధ్యక్షులు,,యాదగిరి రెడ్డి, జగన్ రెడ్డి, లక్ష్మీ నగర్ గణేష్ కాలనీ , ప్రేమ్ జీ, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే

# తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఉప్పల్ - నవభూమి:**ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సైక్లింగ్ అనేది ఆరోగ్యకరమైన రవాణా మార్గం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - జూన్ 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఈరోజు ప్రపంచ బైసైకిల్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయం ఆవరణలో సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ సైకిల్ దినోత్సవం అనేది ఏ లక్షణంతో సంబంధం లేకుండా అందరూ ప్రజలు ఆనందించాల్సిన ప్రత్యేక రోజు. మానవ పురోగతి పురోగతికి చిహ్నంగా సైకిల్ "సహనం, పరస్పర అవగాహన గౌరవాన్ని ప్రోత్సహిస్తుంది మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని మరియు శాంతి సంస్కృతిని సులభతరం చేస్తుందన్నారు. స్థిరమైన రవాణాకు చిహ్నం స్థిరమైన వినియోగం ఉత్పత్తిని ప్రోత్సహించడానికి సానుకూల సందేశాన్ని అందిస్తుంది వాతావరణ పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మరియు హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ మెంబర్స్ భీమ్ సింగ్, గడిలా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు



మేడ్చల్- జూన్ 3:(నవభూమిప్రతినిధి) రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రైతు వేదికలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు సమక్షంలో విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా విత్తనాల స్వయం సమృద్ధి లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు రేగు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త టి లావణ్య, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారిని అర్చన, మేడ్చల్ వ్యవసాయ విస్తరణ అధికారిని తేజస్విని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షుడు, రమణ రెడ్డి, పుదూర్ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, రామ కృష్ణ రెడ్డి, మురళి గౌడ్, హనుమంత రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా పూర్వకంగా కలిసిన యువ నాయకుడు

**ఉప్పల్ -నవ భూమి :** సైనిక్ పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా పూర్వకంగా కలిసిన యువ నాయకుడు ఎండీ రహమాన్,ఈ సందర్బంగా శాలువాతో సత్కరించి ఫోటో బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మమిడాల అనిల్,రాకేష్,చందు నాయక్, దేవేందర్,చింటు,రాజేష్, పవన్,రాహుల్, సాయి కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఫ్లెక్సీలు తొలగింపుపై తీవ్ర ఆగ్రహం

### సీనియర్ టిఆర్ఎస్ నాయకులు సింధం శ్రీకాంత్ ఆక్షేపణ



**కూకట్‌పల్లి, జూన్ 3, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను ప్రభుత్వం 12 గంటలలోపే తొలగించిందని, ఇది ప్రజా పాలన కాదని టీఆర్ఎస్ యువ నాయకుడు సి. శ్రీకాంత్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు వారాల తరబడి నగరమంతా వేలాడుతూ ఉన్నా అధికారులు పట్టించుకోరు. కానీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ప్రతీకగా ఏర్పాటైన బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తక్షణమే తొలగించడం దుర్మార్గం అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు కూడా రాష్ట్రానికి గౌరవం చూపకుండా ఇలా వ్యవహరించడం సింధం శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వారి కృషిని అపహాస్యం చేయడమే కాకుండా, తెలంగాణ పట్ల ఉన్న గౌరవాన్ని అధికార పార్టీ నిర్లక్ష్యం చేస్తోంది" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రేవంత్ రెడ్డి ఉద్యమకారులను బెదిరించి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారని, అప్పట్లో తుపాకీతో వచ్చి ఉద్యమాన్ని అణగదొక్కే ప్రయత్నం చేసిన తుపాకీ రాయుడు ఇప్పుడు సీఎం అయ్యాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విలువలు ఆయనకు అర్థం కావు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెట్టడంపైనే అధికారుల శ్రద్ధ ఉంటుంది. అదే శ్రద్ధను ప్రజా సమస్యలపై చూపితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడేది, అని అన్నారు. బస్తీల్లో మౌలిక సదుపాయాలు దయనీయంగా ఉన్నాయని, వీధిదీపాలు నెలలుగా వెలుగడం లేదన్నారు. ప్రజల ఫిర్యాదులను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు అంటూ రాష్ట్ర పరిపాలన గతి తప్పిందని విమర్శించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివార సాధ్యం..

### దోమల నివారణ కోసం ఈనెల 25 వరకు కార్యాచరణ

### కార్యక్రమాన్ని ప్రారంభించిన కాప్రా సర్కిల్ డిసి జగన్

**కాప్రా,జూన్ 3,(నవభూమి న్యూస్):** వన్ డే వన్ వార్డు కార్యక్రమంలో భాగంగా దోమల నిర్మూలన కోసం ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు. మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీ కాలనీలో దోమల నివారణ కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శానిటేషన్, ఎంటమాలజీ విభాగాల కార్మికులకు పలు సూచనలు చేసారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దోమల నిర్మూలన మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నూతన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సర్కిల్ డిసి జగన్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజు, శానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్, ఎంటమాలజీ ఏఈ రమేష్ లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ లోని పలు ఇండ్లలో నీటి నిల్వలను పరిశీలించి సేకరించిన లార్వాపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. లార్వా ద్వారా అభివృద్ధి చెందే దోమ వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తాయని, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఇన్ సెట్ కలెక్టర్లు, సిబ్బంది, శానిటేషన్ జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, కార్మికులు, తదితరులు పాల్గొని వన్ డే వన్ వార్డు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బీమా సౌకర్యం ఎంతో మంది జన సైనికుల కుటుంబాలకు భరోసా

### జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్



**కూకట్‌పల్లి, జూన్ 03, (నవభూమి ప్రతినిధి) :** బీమా సౌకర్యం ఎంతో మంది జన సైనికుల కుటుంబాలకు భరోసా అని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఆర్కే సాగర్ లు పాల్గొని తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్, మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బొప్పల జమున, నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గకు చెందిన కుర్ర సైదులు కుటుంబాలకి భీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతో మంది జన సైనికుల కుటుంబాలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ విభాగం కావ్య మండపాక, యడమ రాజేష్, కొల్లా శంకర్, సరి కొప్పుల నాగేశ్వరరావు, సాంబశివుడు, మహబూబ్, శ్రీను ఇతర నియోజకవర్గ నాయకులు, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్‌లో పిఎసి చైర్మన్ గాంధీ పాదయాత్ర

### మౌలిక వసతుల అభివృద్ధికి హామీ

**కూకట్‌పల్లి,జూన్3, (నవభూమి ప్రతినిధి) :** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్, హెచ్ఎంటి హిల్స్ కాలనీలలోని మౌలిక సమస్యలు, అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఇంజనీరింగ్, జలమండలి, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, ఇప్పటికే కల్పించిన మౌలిక వసతులకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. అదే సమయంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, మంచి నీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ...కాలనీల్లో మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, త్వరలోనే సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం, పొంగుతున్న మ్యాన్‌హోల్స్ వద్ద పునరుద్ధరణ చేయడం, మంచి నీటి సరఫరా పెంపొందించడం వంటి అంశాలపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కాలనీవాసులకు సుఖవంతమైన వాతావరణం కల్పించే దిశగా అన్ని రకాల మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మీనారాయణ, జలమండలి మేనేజర్ ప్రియాంక, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాలనీ సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# సీల్ వెల్ కార్పొరేషన్ సౌజన్యంతో కుసుమ ఆంజనేయులు ద్వితీయ వర్ధంతి సందర్భంగా వితరణ




**ఖైరతాబాద్ 03, జూన్ ( నవభూమి ప్రతినిధి):** ప్రముఖ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, గొప్ప మానవతావాది ఆదర్శ ఫౌండేషన్, కేకేఆర్ఎం ట్రస్ట్ ల ఫౌండర్ ప్రెసిడెంట్ డా కుసుమ భోగరాజు తండ్రి కుసుమ ఆంజనేయులు ద్వితీయ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా పేద ప్రజలకు, నిరాశ్రయులకు డా కుసుమ భోగరాజు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం నిమ్స్ హాస్పిటల్ రోగుల వద్దకు వచ్చే వారి సహాయకులకు అల్పాహారం అందజేశారు. ప్రముఖ వ్యాపార సంస్థ సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత, అపర దాన కర్ణుడు బండారు సుబ్బారావు సౌజన్యంతో ఈ వితరణ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శ ఫౌండేషన్ కో -ఆర్డినేటర్ కుసుమ నాని పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్ ఇళ్లను ఇచ్చేందుకు కృషి చేస్తా: ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు





**ఘట్కేసర్ - జూన్ 3:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం ప్రతాపసింగారం గ్రామస్తులు అర్హులైన వారికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు మల్లారెడ్డి కి వారి క్యాంపు కార్యాలయం లో కలిసి విజ్ఞప్తి చేశారు.మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి స్థానిక నాయకులతొ కలిసి మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు ని సెక్రటేరియట్ లోని వారి కార్యాలయంలో కలిసిసమస్యను వివరించి అర్హులైన వారికీ న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.దీని పై ఇంచార్జ్ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు.

# బోడుప్పల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**ఉప్పల్ -నవభూమి:** బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ముఖ్య అతిథులు మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్,కమిషనర్ శైలజ,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కలిసి లబ్ధిదారులకు అందజేశారు,ఈకార్యక్రమంలో అధికారులు,మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీల చైర్మన్లు,సభ్యులు,21 డివిజన్ కమిటీ సభ్యులు ఎలిగోండయ్య,జ్ఞానేశ్వర్, నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు





**వనపర్తి, మే 03(నవభూమి ప్రతినిధి):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం నాగవరం రైతు వేదిక ప్రాంగణంలో ఖరీఫ్ సీజన్ కు నూతన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి. ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలను అమ్మాలని, అదే విధంగా భూ తగాదాలు, రైతు సాగు చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. పేద రైతులు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అందుకు టోల్ ఫ్రీ: 15100 కు కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి కురుమయ్య , వ్యవసాయ శాస్త్రవేత్త భరత్ భూషణ్ రావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జేయన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ దంపతులకు ఒకేసారి పీహెచ్.డి డిగ్రీ

## 13వ స్నాతకోత్సవంలో అరుదైన ఘట్టం డాక్టరేట్ పట్టాలు అందుకున్న బొట్ల బిక్షపతి దంపతులు

**కూకట్ పల్లి, జూన్ 3, (నవభూమి ప్రతినిధి).:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేయన్టీయూహెచ్), హైదరాబాద్లో సోమవారం నిర్వహించిన 13వ స్నాతకోత్సవంలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన, చేయూతగా నిలిచిన జేఏసీ నాయకులు బొట్ల బిక్షపతి, ఆయన సహచరి సందెల సంధ్య ఒకేసారి ఒకే వేదికపై డాక్టరేట్ (పీహెచ్.డి) పట్టాలను అందుకున్నారు. బొట్ల బిక్షపతి యూనివర్సిటీ జేఏసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, సందెల సంధ్య విద్యావేత్తగా సేవలందిస్తున్నారు. విద్యారంగంలో చేసిన విశిష్ట పరిశోధనలకు గానూ వీరిద్దరికీ విశ్వవిద్యాలయం పీహెచ్.డి పట్టాలు ప్రదానం చేసింది. దంపతులు ఒకేసారి డాక్టరేట్ పట్టా పొందడాన్ని విశ్వవిద్యాలయ అధికారులు, ప్రొఫెసర్లు, జేఏసీ నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి తోడుగా, విద్యా రంగంలోనూ స్ఫూర్తి దాయకంగా నిలిచిన ఈ దంపతుల పరిశ్రమకు పలువురు అభినందనలు తెలిపారు. ఇది విద్యార్థులకు, యువతకు ఆదర్శంగా నిలుస్తుం దని వ్యాఖ్యానించారు.



# డా. పి. శ్రీదేవికి జెఎన్టీయూ నుండి పీహెచ్డి పట్టా

## విద్యుత్ రంగంలో విశిష్ట సేవలకు గాను గుర్తింపు



**కూకట్పల్లి, జూన్ 3, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖలో విభాగాధిపతిగా పనిచేస్తున్న డా. పి. శ్రీదేవి జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్టీయూ), హైదరాబాద్ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డి.) పట్టా పొందారు. ఇకనామిక్ లోడ్ డిస్పాచ్ ఆఫ్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనను డా. బి. రవీంద్రనాథ్ రెడ్డి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధన ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థల్లో డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ను ఆర్థికంగా సమర్థవంతంగా వినియోగించేందుకు నూతన విధానాలను అభివృద్ధి చేశారు. ఈ పీహెచ్.డి పట్టభిషేకం జెఎన్టీయూ హైదరాబాద్ 13వ స్నాతకోత్సవం సందర్భంగా అధికారికంగా ప్రదానం చేయబడింది. ఈ ఘనత డా. పి. శ్రీదేవి విద్యా ప్రస్థానంలో ఓ ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. విద్యుత్ మరియు శక్తి రంగాల్లో ఆమె చేసిన పరిశోధనకు ఇది ఒక విలువైన గుర్తింపుగా మారింది. ఈ సందర్భంగా డా. పి. శ్రీదేవి కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తు పరిశోధనలకు, విద్యా రంగంలో చేస్తున్న సేవలకు మరింత విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపడతాం: కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్-నవభూమి:** చిలుకానగర్ డివిజన్లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు వర్షాకాల శానిటేషన్, వెంటమాలజీ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ముందస్తు వర్షాకాల శానిటేషన్ మరియు వెంటమాలజీ ప్రత్యేక డ్రైవ్ లో శానిటేషన్ డిఈ చందన, పెంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి,శానిటేషన్,ఎంటమాలజీ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ లో పాల్గొన్నారు,అనంతరం కార్పొరేటర్ గీత ప్రజలు మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలలో బస్తీలలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా శానిటేషన్ సిబ్బంది ద్వారా అన్ని వ్యర్థ పదార్థాలను డిస్మెంటల్ లను శుభ్రపరిచే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని అదేవిధంగా ప్రతి ఇంటిలో వర్షాకాలంలో దోమల బెరడు ఉండకుండా ఎంటమాలిజ డిపార్ట్మెంట్ ద్వారా అన్ని రసాయనాలు పిచికారి చేయడం జరుగుతుందని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈ డ్రైవ్ ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, బలరాం,జిల్లాల ప్రవీణ్,శ్యామ్ మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ చారి,సుందర్,ఉపేందర్, సంతోష్ రెడ్డి,పాండు,స్వామి యాదవ్,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు,

